*పత్రికా ప్రకటన - 2*

## ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

తేదిః 08.07.2014

ప్రపంచ అలర్జి దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మంగళవారం సచివాలయంలో అలర్జి బాధితుల కోసం టోల్ ఫ్రీ నంబరును విడుదల చేశారు. వరంగల్‌కు చెందిన అలర్జి వైద్య నిపుణుడు డా.వ్యాకరణాల నాగేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పడిన అలర్జి ఫ్రీ ఇండియా ప్రాజెక్టును కూడా కేసిఆర్ ప్రారంభించారు. 18004250055 మరియు 09441666636 టోల్ ఫ్రీ నెంబర్ లకు ఫోన్ చేస్తే అలర్జికి సంబంధించిన బాధితులకు ఉచిత వైద్య సలహాలు అందుతాయి. భారత దేశంలో దాదాపు 40 కోట్ల మందికి పైగా అలర్జి బాధితులు వున్నారు. వారి విషయంలో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రత్యేక చొరవ చూపినందుకు డా.నాగేశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు.

---